క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉయ్యూరు: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ డి.కృష్ణనాయక్ తెలిపారు. పెద ఓగిరాల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెద ఓగిరాల, చిన ఓగిరాల, ఆకునూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన



నున్న(విజయవాడరూరల్): టీటీడీ ఆర్థిక సహకారంతో హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ నిర్మించిన నున్న (బోడపాడు) గంగానమ్మ అమ్మవారి తిరునాళ్ల రెండవ రోజు గురువారం దేవస్థానంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ మహిళలు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవ (అన్న కూటోత్సవం) తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పంచహారతులు, చతుర్వేద పారాయణ, శ్రీ పద్మావతీ సమేత వెంకటేశ్వరస్వామి, పార్వతీ పరమేశ్వరుల దివ్యశాంతి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకొని ఆశీస్సులు పొందారు. దేవస్థానం కమిటీ ప్రతినిధులు తెనాలి లక్ష్మణరావు, కమిటీ సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



పెనమలూరు: పోస్టల్ బ్యాలెట్ చివరి రోజు గురువారం 75 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రాజు వివరాలు తెలుపుతూ ప్రధాన మంత్రి బందోబస్తులో పాల్గొన్న పోలీసులు, ప్రొటోకాల్ సిబ్బందికి గురువారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయటానికి ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చిందన్నారు. దీంతో పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 75 మంది ఓటు వేశారన్నారు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసిందన్నారు.

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో గురువారం 40 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన పోలీస్ సిబ్బంది, ఎన్‌ఎస్ఎస్ వలంటీర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మ సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లకు సీలువేసి భద్రపరిచారు. నియోజకవర్గంలో మొత్తం 1,702 పోస్టల్ బ్యాలెట్లకుగాను ఇప్పటి వరకు 1,580 మంది వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించండి



రామవరప్పాడు: ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ రూరల్ మండల అధ్యక్షుడు, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు విజ్ఞప్తి చేశారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రంగారావు ఇంటింటికీ పర్యటించి సంక్షేమ పథకాలను వివరించారు. ఈవీఎం మిషన్లపై అవగాహన కల్పించారు. శీలం రంగారావుమాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పరిమి సింధూర, ఉప సర్పంచ్ అంకం రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ ఆశయం

ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ



కాలనీవాసులతో మాట్లాడుతున్న వంశీమోహన్

గన్నవరం రూరల్: ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ఆశయమని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ చెప్పారు. గురువారం పురుషోత్తపట్నం గ్రామంలో ఆంజనేయస్వామికి పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. స్థానిక ప్రధాన సెంటర్, లైబ్రరీ, సహకార బ్యాంకు, బీసీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. స్థానిక బీసీ కాలనీ రామాలయంలో పూజలు చేశారు. వంశీకి మహిళలు నుదుటిన తిలకందిద్ది, హారతులిచ్చి ఆశీర్వదించారు. గ్రామంలో తీన్‌మార్ డప్పులతో, మేళతాళాలతో, బాణసంచా మోతలతో, రైతులు ట్రాక్టర్లకు వైఎస్సార్ సీపీ అలంకరణలు చేసి ప్రచారం కొనసాగించారు. కొండపావులూరు పొలిమేర నుంచి వందలాది మంది కార్యకర్తలు ఎదురు వచ్చి వంశీని స్వాగతించారు. ఉప్పుగంటి రాజేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, కైలే శివకుమార్, పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి రామ్మోహనరావు, బండి ప్రభుదాస్, కొమ్మినేని మధుసూదనరావు, కోటా కొండలరావు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కొమ్మినే ని పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వంశీ కోరారు. నియోజకవర్గ,నమూనా బ్యాలెట్లు అందజేసి, నమూనా ఈవీఎంలలో ఓటు వేసే విధానం వివరించారు.

అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

గన్నవరం: మండలంలోని కేసరపల్లి శివారు వెంకట నరసింహాపురం అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన కాలనీలో పర్యటించారు. తొలుత కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వంశీమోహన్ మాట్లాడుతూ..గతంలో కాలనీలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేశామని, మిగిలిన అంతర్గత రహదారుల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల నాణ్యమైన విద్య, వైద్యం పేదలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. టీడీపీ చెబుతున్న కల్లబొల్లి వాగ్దానాలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ అనగాని రవి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, ఉపసర్పంచి గద్దం అంకమ్మ, కాలనీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గన్నవరం రూరల్: మండలంలోని గోపవరపుగూడెం, చనుపల్లివారిగూడెం, మాదలవారిగూడెం గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఎన్నికల ప్రచారం కొనసాగింది. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగాడాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వంశీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. గోసుల శివభరత్ రెడ్డి, ఎంపీపీ అనగాని రవి, నాయకులు ఉప్పుగంటి రాజేష్, ఓబిళనేని బ్రహ్మయ్య, నల్లూరి వెంకటేశ్వరరావు, కొలుసు పాములు, కందిమళ్ల శ్రీనివాసరావు, బుద్ధాల లక్ష్మీ ప్రసన్న, బెజవాడ రాజేష్, ఉప్పుగంటి పద్మజ తదితరులు పాల్గొన్నారు. జాతీయ నాయకుల విగ్రహాలకు డాక్టర్ వంశీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జగనన్నను గెలిపించుకుందాం

మంత్రి జోగి రమేష్



గంగూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి జోగి



మంత్రి జోగి రమేష్‌ను పూల మాలతో సత్కరిస్తున్న కాపు నేతలు

పెనమలూరు: ఈ ఎన్నికల్లో జగనన్నను గెలిపించి ప్రతి ఒక్కరు వారి హక్కులు కాపాడు కోవాలని మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. ఆయన గురువారం గంగూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీల మేరకు మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అండగా నిలిచారన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో మైనార్టీ సోదరులకు ఎల్ల వేళలా అండగా ఉంటానని మంత్రి జోగి రమేష్ అన్నారు. దివంగత వైఎస్సార్ ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇచ్చారన్నారు. అయితే బీజేపీ నేడు రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారని ఖండించారు. మైనార్టీ సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. చోడవరం, వణుకూరు గ్రామాల్లో మంత్రి జోగి రమేష్ బైక్ ర్యాలీ చేశారు. గంగూరులో అక్బర్‌పాషా, దేవినేని గౌతమ్ నేతలు పాల్గొన్నారు. చోడవరంలో సర్పంచి కాకర్ల వెంకటరత్నం, ఉపసర్పంచి జి. సాంబశివరావు, ఏఎంసీ డైరెక్టర్ మండూరు కోటేశ్వరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ మానికొండ సూర్యతేజ, లింగాల శోభన్‌బాబు, జి.శైలజ, చోడవరపు శ్రీనివాసరావు, రవిచంద్, వణుకూరులో నేతలు చక్క గోపీకృష్ణ, వణుకూరు నాగరాజు, దయాల కిషోర్, శివ య్య, వణుకూరు కోటయ్య, పాలా రాజేష్ పాల్గొన్నారు.

పెనమలూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు తోడుగా ఉంటారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. పోరంకిలో ఒక కల్యాణ మండపంలో గురువారం కాపు నేతల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా సహకారంతోనే తన తండ్రి రాజకీయాల్లో గుర్తింపు పొందారన్నారు. తామంతా రంగా అభిమానులమేనని తెలిపారు. రంగా ఎలా చనిపోయాడో అందరికీ తెలిసిందేనని అన్నారు. జగనన్న కూడా కాపు సామాజిక వర్గా నేతలకు ఎక్కువ సంఖ్యలో టికెట్లు కేటాయించారని తెలిపారు. నేడు పవన్ కల్యాణ్ వాస్తవాలు మరిచి చంద్రబాబుతో చేతులు కలపటం దారుణమని విమర్శించారు. తాను పెనమలూరు నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మావులూరి ప్రఖ్యాత్, కాపు సామాజిక వర్గం పాల్గొన్నారు.

సీపీఐ నేత విజయ్‌కుమార్‌కు ఎమ్మెల్యే నివాళి

కంకిపాడు: సీపీఐ సీనియర్ నేత, ఈడుపుగల్లు మాజీ సర్పంచ్ మేరుగు విజయ్‌కుమార్ (68) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇటీవల విజయవాడ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిన ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు. సీపీఐ సీనియర్ నేతగా, కళాకారుడిగా, మాజీ సర్పంచ్‌గా విశిష్ట సేవలు అందించారు. విజయ్‌కుమార్‌కు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. విజయ్‌కుమార్ భౌతిక కాయాన్ని రాష్ట్ర మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, ఎంపీటీసీ బూరగ బాలాజీ, మాజీ సర్పంచ్ మాదు అరుణ్‌కుమార్, మైనార్టీ నేత షేక్ చిన్నా, వైఎస్సార్ సీపీ నాయకులు పర్వతనేని సుభాష్, చోరగుడి శ్రీకాంత్, నాగదేశి బాలకృష్ణ, ఒడుగు రాజేష్, గొర్రుముచ్చు ఝాన్సీరాణి, కె.రోజ్ మేరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, రాష్ట్ర, జిల్లా నాయకులు ఉన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

పెనమలూరు: వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉంది. చోడవరంగా గ్రామంలో గురువారం సర్పంచి కాకర్ల వెంకటరత్నం, పెదపులిపాకలో సర్పంచి గుంటూరు శ్రీనివాసచౌదరి, గోసాలలో సర్పంచి సంగెపు శ్రీనివాసరావు, పెనమలూరులో సర్పంచి లింగాల భాస్కరరావు, గంగూరులో అక్బర్‌పాషా, వణుకూరులో చక్క విజయ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఇంటింటికీ తిరిగి నిర్వహిస్తున్నారు. పార్టీ నేతలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొని జగనన్నను, జోగి రమేష్‌ను గెలిపించాలని కోరుతున్నారు. కాగా యనమలకుదురులో భగత్ సింగ్‌నగర్, సాయినగర్‌లో వైఎస్సార్ సీపీ నేతలు షేక్ అష్రఫ్, కోసూరి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నేతలు లంకా కోటేశ్వరరావు, లతీఫ్, కరీం, కత్తెర బాషా, మున్నా, నాగరాజు పలువురు పాల్గొన్నారు. గంగూరు వైఎస్సార్ సీపీ యువజన నాయుడు బంగారు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. పోరంకి దళితవాడలో నేత అద్దేపల్లి చందు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కానూరు సనత్‌నగర్‌లో మైనార్టీ నేతలు సిద్దిఖ్, చాంద్‌బాషా, లతీఫ్, షాబు ఎన్నికల ప్రచారం చేశారు.

పేదల పాలిట పెన్నిధి వైఎస్ జగన్



నున్న ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాల బ్రోచర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నున్న(విజయవాడరూరల్): పేదల పాలిట పెన్నిధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నున్న గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే పథకాలు కొనసాగుతాయని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, సొసైటీ డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, పార్టీ నాయకులు జీతం శ్రీనివాసరావు, భీమవరపు శివరామిరెడ్డి, అంగజాల హనుమా, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు తగరం రవీంద్ర, ట్రేడ్ యూనియన్ మండలాధ్యక్షుడు గుడ్డేటి రాజేష్, ఎంపీటీసీ సభ్యులు ప్రత్తిపాటి రవీంద్ర, పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొంతు సరోజిని, పెండెం గిరిజాకుమారి, బొమ్మిన శ్రీనివాసరావు, పలువురు వార్డు సభ్యులు, కన్వీనర్లు, స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అంబాపురం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్, కొడాలి భరత్, కిరన్, రోజారమణి స్థానిక నాయకులు పాల్గొన్నారు. పి.నైనవరం గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరావు, గ్రామ సర్పంచి బొట్టా సోమయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. బీసీ కాలనీలో తిరిగి ప్రచారం చేశారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలి

ఉయ్యూరు: రాబోయే ఎన్నికల్లో కూటమిని చిత్తుగా ఓడించాలని దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకులు పినమాల నాగకుమార్ పిలుపునిచ్చారు. ఉయ్యూరులో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నాగకుమార్ మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఏకమై చంద్రబాబుకు ఓటు తో బుద్ధి చెప్పాలని, కూటమిని కూల్చాలని కోరారు. మతతత్వ బీజేపీతో జత కట్టిన చంద్రబాబు నీచరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల చిన్నచూపు ఉన్న చంద్రబాబుకు పాలించే అర్హత లేదన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని విజ్ఞప్తిచేశారు. పెనమలూరు అసెంబ్లీ స్థానం నుంచి జోగి రమేష్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకుడు మట్టా హనోక్ పాల్గొన్నారు.

జగనన్న హామీపై ముస్లిం మైనార్టీల హర్షం



మాట్లాడుతున్న సయ్యద్ నూరుద్దీన్

రామవరప్పాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌పై హామీ ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని మైనార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నూరుద్దీన్ మాట్లాడుతూ కుల, మత, పార్టీలకతీతంగా గత ఐదు సంవత్సరాలుగా సుపరిపాలన అందిస్తూ జగనన్న ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. నిత్యం ముస్లిం మైనార్టీలపై విషం కక్కుతూ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఎత్తివేసి సీఏఏ, ఎన్ఆర్‌సీ అమలు చేస్తామని బహిరంగంగా చెబుతున్న బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మరన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి తరువాత మేనిఫెస్టోను మాయం చేసే ఘనుడు చంద్రబాబు అని దయ్యబట్టారు. కాపీ కొట్టిన పథకాలకు సూపర్ సిక్స్ అని పేరు పెట్టి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధం అయ్యాడని విమర్శించారు. జనసేనను టీడీపీ వద్ద తాకట్టు పెట్టి పవన్ కల్యాణ్ మరోసారి ప్యాకేజీ స్టార్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. పేదల ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి జగనన్నను మళ్లీ సీఎంను చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంజాద్ ఖాన్, షేక్ వలి, షేక్ మోహిద్దీన్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈవీఎంపై ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గుర్తులు, క్రమ సఖ్య ఉన్న పత్రాలను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీమోహన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తేలప్రోలు, ఇందుపల్లి, ముక్కపాడు, వేమండ తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలి



ప్రచారం నిర్వహిస్తున్న సూరపనేని రాధాకృష్ణ మూర్తి, ప్రజా ప్రతినిధులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామన్నగూడెంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత సూరపనేని రాధాకృష్ణమూర్తి, బాపులపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, మడిచర్లలో వైఎస్సార్ సీపీ నేత చెరుకూరి శ్రీనివాస్, వేలేరులో జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు నేతృత్వంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా వల్లభనేని వంశీలకు ఫ్యానుగుర్తులపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యుడు పడకల కోటేశ్వరరావు, సర్పంచ్‌లు సరిపల్లి కమలాభాయి, రెడ్డి వీరాంజనేయులు, మాజీ సర్పంచ్ ఢీకొల్లు అభి రమేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కంకిపాడు: వైఎస్సార్ సీపీకి విజయాన్ని అందించాలని కోరుతూ ప్రొద్దుటూరులో పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెనమలూరు అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్‌ను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరుతూ కరపత్రాలు, నమూనా బ్యాలెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బేతపూడి సురేష్, పార్టీ నేతలు భీమవరపు నాగిరెడ్డి, బీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, బీహెచ్ గిరిరెడ్డి, పి. నాగరాజు, బీహెచ్ లక్ష్మణ్, వినోద్, వల్లె రాజు, గాలంకి సుబ్బారావు, తిమ్మారెడ్డి,ఈ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి గాయాలు

పెనమలూరు: కానూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు అవ్వటంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిగడప శ్రీనివాసానగర్‌కు చెందిన సీహెచ్.అనూహ్య కానూరు పీవీపీ సిద్ధార్థలో ఎంబీఏ చదువుతోంది. ఆమె కాలేజీ ముగిసిన తరువాత బంధువు శ్రేష్టతో స్కూటర్‌పై ఇంటికి బయలుదేరారు. కాగా వారు కాలేజీ నుంచి కొద్ది దూరం రాగానే ఓ కారు వారి స్కూటర్‌ను ఢీ కొట్టింది. వెనుక కూర్చున్న అనూహ్య కాలికి గాయమైంది. బాధితురాలిని పటమట ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

మద్యం సీసాలు స్వాధీనం

కంకిపాడు: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని కంకిపాడు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్ఐ డి.సందీప్ తెలిపిన కథనం మేరకు..మండలంలోని కోలవెన్ను గ్రామానికి చెందిన పిట్టా నారాయణరావు కంకిపాడు నుంచి మద్యం సీసాలతో వెళ్తుండగా పునాదిపాడు శివారులో పోలీసులు గుర్తించి తనిఖీలు చేశారు. తొమ్మిది మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వంశీమోహన్

గన్నవరం: ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపురం విచ్చేసిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. తొలుత గ్రామంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, ఎంపీపీ అనగాని రవితో కలిసి వంశీమోహన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. సర్పంచి డొక్కు సాంబశివవెంకటన్నబాబు నేతృత్వంలో అనగాని సుందర్, ఆవుటపల్లి శివప్రసాద్, చొప్పవరపు బాలస్వామి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

యనమలకుదురులో కూటమి తీరే వేరు

పెనమలూరు: యనమలకుదురులో కూటమి తీరు మూడు ముక్కలాటగా ఉంది. ఇక్కడ టీడీపీ, జనసేన, బీజేపీ ఎవరి దారిలో వారు పయనిస్తున్నారు. పైగా టీడీపీలో రెండు వర్గాలు, జనసేనలో రెండు వర్గాలుగా విడిపోయారు. యనమలకుదురు గ్రామం వైఎస్సార్ సీపీకి కంచుకోటగా ఉంది. ఇక్కడ టీడీపీ అభ్యర్థి ఎలాగైన బలం పుంజుకోవాలని నానా తిప్పలు పడుతున్నాడు. జనసేన కలవటంతో గ్రామంలో మెజారిటీ సాధించగలుగుతాయమని కలలు కంటున్నారు. అయితే కూటమి పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరుకోవటంతో టీడీపీ అభ్యర్థి పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉంది. టీడీపీలో పాత, కొత్త వర్గాల మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో పార్టీలో కుమ్ములాట తారాస్థాయికి చేరాయి. ఒకరి ఉనికిని ఒకరు సహించలేక పోతున్నారు. జనసేనలో కూడా రెండు వర్గాలు ఏర్పడి ఇటీవల రోడ్డున పడి కొట్టుకున్నారు. జనసేన రెండు వర్గాలు ఎడముఖం పెడముఖంగా ఉన్నారు. ఇక బీజేపీ నేతలు టీడీపీ అభ్యర్థి ఓడిపోవాలని పట్టుదలతో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి వ్యవహార శైలితో విసిగి పోయిన బీజేపీ నేతలు అసలు ఎన్నికల ప్రచారంలో కనబడటం లేదు. కూటమిలో కలయిక లేక పోవటం, ఆయా పార్టీలో గ్రూపు తగాదాలతో యనమలకుదురులో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.